**ఆస్ట్రేలియా బయట ఆపరేట్ చేసే మైగ్రేషన్ ఏజెంట్లను గురించి సమాచారం**

## వీసాకు అప్లై చేసేవారికి సలహా

వీసా అప్లికేషన్ సమర్పించేటప్పుడు మీకు మైగ్రేషన్ ఏజెంటును ఉపయోగించవలసిన అవసరం లేదనే విషయం గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. మైగ్రేషన్ ఏజెంటు మీ ఆప్లికేషను ఫలితాన్ని ప్రభావితంగానీ లేదా ముందుగా నిర్ణయించడంగానీ, లేదా దాని ప్రక్రియను వేగవంతం చేయడంగానీ చేయలేడు.

డిపార్టుమెంట్ ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అండ్ సిటిజన్‌షిప్ (డిఐఏసి) ద్వారా ప్రోసెస్ చేయబడే అప్లికేషన్లలో అత్యధికం మైగ్రేషన్ ఏజెంట్లు సమర్పించినవి కావు.

అయితే, మీకు వీసా అప్లికేషను సమర్పించడానికి ధైర్యంగా అనిపించకపోతే లేదా మీ కేసు సంక్లిష్టమైనది అయితే, మీరు రిజిస్టరు చేయబడిన మైగ్రేషన్ ఏజెంటును ఉపయోగించాలని కోరుకోవచ్చు.

ఆస్ట్రేలియాలో ఆపరేట్ చేసే మైగ్రేషన్ ఏజెంట్లు మైగ్రేషన్ ఏజెంట్స్ రిజిస్ట్రేషన్ ఆథారిటీ కార్యాలయం (ఎమ్ఏఆర్ఏ కార్యాలయం) లో రిజిస్టర్ చేసుకోవటం ఒక చట్టబద్ధమైన నిబంధన. ఆస్ట్రేలియాలో రిజిస్టర్ చేసుకున్న కొందరు ఏజెంట్లకు ఇతర దేశాలలో ప్రాక్టీస్‌లు ఉన్నాయి. రిజిస్టర్ చేసుకున్న ఏజెంట్ల కోసం మీరు ఎమ్ఏఆర్ఏ వెబ్‌సైట్ www.mara.com.au లో వెతుకవచ్చు.

## అప్లికేషన్లు సమర్పించడం

మీరు అప్లికేషన్ నేరుగా డిఐఏసి కి సమర్పించవచ్చు లేదా మీ తరపున అప్లికేషను సమర్పించడానికి ఒక ప్రతినిధిని ఎంచుకోవచ్చు. ఎవరు సమర్పించారు అనేదానితో సంబంధం లేకుండా, డిపార్టుమెంటు సమర్పించిన అన్ని అప్లికేషన్లను స్వీకరిస్తుంది. అత్యధిక అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.

ఒకవేళ ఆస్ట్రేలియా బయటగల ఒక రిజిస్ట్రేషన్ లేని మైగ్రేషన్ ఏజెంటు మీ తరపున అప్లికేషన్ సమర్పిస్తే, వారికి ఒక గుర్తింపు నంబరు ఇవ్వబడుతుంది. ఈ నంబరు డిఐఏసి యొక్క పరిపాలనా ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతుంది, అంతేకానీ ఇది ఎలాంటి ప్రాధాన్యతగానీ, ఏజెంటుకు విశేష అధికారంగానీ కల్పించదు.

వీసాలు, అప్లికేషన్ ప్రక్రియ గురించి సమాచారం మరియు డిఐఏసి కార్యాలయాల సంప్రదింపు వివరాలు www.immi.gov.au లో అందుబాటులో ఉన్నాయి.

## ఒక మైగ్రేషన్ ఏజెంటును ఎంచుకోవటం

మీరు ఒక మైగ్రేషన్ ఏజెంటును ఉపయోగించుకోవాలనుకుంటే, ఎమ్ఏఆర్ఏ కార్యాలయంలో రిజిస్టరు చేసుకున్న ఏజెంటును లేదా ఇది వీలుకానప్పుడు, మీ దేశంలో గుర్తింపు పొందిన వారిలో ఒకరిని ఉపయోగించుకోవలసిందిగా డిఐఏసి సిఫారసు చేస్తున్నది.

మీ ఎమ్ఏఆర్ఏ కార్యాలయంలో రిజిస్టరు చేసుకున్న ఏజెంటు నేర ప్రవర్తనకలిగివున్నట్లు మీకు అనుమానం వస్తే, మీరు మీ స్థానిక డిఐఏసి కార్యాలయానికి సూచించాలి. ఎమ్ఏఆర్ఏ కార్యాలయంలో రిజిస్టరు చేసుకున్న ఏజెంట్లకు సంబంధించిన ఇతర ఫిర్యాదులు www.mara.com.au లో చేయవచ్చు.

ఒకవేళ మీరు ఆస్ట్రేలియా బయట రిజిస్టరు చేసుకోని ఏజెంటును ఉపయోగించుకోవాలనుకుంటే, వారి నుండి మీరు హేతుబద్ధంగా ఏమి ఆశించవచ్చో అర్థం చేసుకోండి మరియు ఆ ఏజెంటు అసమర్థంగా, మోసపూరితంగా లేదా అవినీతిగా వ్యవహరిస్తే మీ వికల్పాలను తెలుసుకోండి.

రిజిస్టరు చేసుకోని మైగ్రేషన్ ఏజెంటు నేరపూర్వక ప్రవర్తన కలిగివున్నట్లు మీకు అనుమానం వస్తే, మీరు మీ స్థానిక చట్ట సంరక్షణ అధికారులకు రిపోర్టు చేయాలి మరియు మీ స్థానిక డిఐఏసి కార్యాలయంలో తెలియజేయాలి.

### గుర్తుంచుకోండి

మీరు మైగ్రేషన్ ఏజెంటును ఉపయోగించుకోనవసరం లేదు.
ఒకవేళ మీరు మైగ్రేషన్ ఏజెంటును ఉపయోగించుకోవాలనుకుంటే, రిజిస్టర్ చేసుకున్న వారిని ఉపయోగించుకోండి.
ఆస్ట్రేలియాలో రిజిస్టరు చేసుకున్న మైగ్రేషన్ ఏజెంటును ఉపయోగించుకోవలసిందిగా డిఐఏసి సిఫారసు చేస్తున్నది.

**మరింత సమాచారం www.immi.gov.auలో అందుబాటులో ఉన్నది.**